LV Prasad Eye Institute

**పత్రికా ప్రకటన**

# వంశపారంపర్య కంటి వ్యాధులపై కేంద్రీకరణ

*ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ అవగాహనా ప్రచారం*

***"వంశపారంపర్య కంటి వ్యాధులు (హెరిడిటరీ ఐ డిజీసెస్ - హెచ్ఈడి) రక్తసంబంధీకులలో వివాహాలు, అంటే దగ్గరి బంధువుల మధ్య మరియు దగ్గరి సంబంధాలున్న సమాజంలో వివాహాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో ఒక గణనీయమైన ఆరోగ్య సమస్యగా ఉన్నది. అటువంటి కేసులలో హెచ్ఈడి సంబంధిత జన్యు మార్పులను సంక్రమింపజేసే ప్రమాదం ఎక్కువగా ఉండవచ్చు."***

**హైదరాబాద్, ఏప్రిల్ 8, 2024:** వంశపారంపర్య కంటి వ్యాధులు (హెరిడిటరీ ఐ డిజీసెస్ - హెచ్ఈడి) పేరు సూచిస్తున్నట్లుగా తల్లితండ్రులనుంచి వారి పిల్లలకు సంక్రమించే జన్యుపర సమస్యలు. ఈ వ్యాధులు రెటీనా, కార్నియా, లెన్స్, మరియు కంటి నరంతో సహా వివిధ కంటి భాగాలను ప్రభావితం చేస్తాయి. హెచ్ఈడి బలహీనమైన దృష్టి, కంటిలో పెరిగిన ఒత్తిడి, లేదా పగలు లేదా రాత్రి సమయాలలో చూడటంలో ఇబ్బందికి దారితీయగల కంటి సమస్యలను ఆవరిస్తుంది. హెచ్ఐడి ఉదాహరణలలో పుట్టుకతో వచ్చే కార్నియా సంబంధిత పారదర్శకతలు కూడా ఉంటాయి. ఇందులో పిల్లలు కార్నియల్ మచ్చలు, జన్మసిద్ధ శుక్లాలు, జన్మసిద్ధ గ్లకోమా, మరియు రెటినిటిస్ పిగ్మెంటోసాతో పుడతారు. చికిత్స చేయకుండా వదిలేస్తే, ఈ సమస్యలు వ్యక్తి జీవన నాణ్యతను ప్రభావితం చేయగలవు, అంధత్వానికి కూడా దారితీయగలవు.

తీవ్రతలో మరియు పురోగతిలో వంశపారంపర్య కంటి వ్యాధులు (హెచ్ఈడి) మారుతూ ఉండవచ్చు. ఈ సమస్యలను నిర్వహించడంలో మరియు దృష్టిని పరిరక్షించడంలో త్వరిత గుర్తింపు, చికిత్స, మరియు మార్గనిర్దేశం చాలా కీలకం. వారికి రాగల ప్రమాదాన్ని అంచనా వేయడానికి మరియు వారి కంటి ఆరోగ్యంగురించి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి కుటుంబ చరిత్రలో హెచ్ఈడి ఉన్న వ్యక్తులకు జన్యుపర సలహా సంప్రదింపులు సూచించబడవచ్చు. అదనంగా, భవిష్యత్తులో గర్భధారణలద్వారా వ్యాధి వచ్చే ప్రమాదాన్నిగురించి తల్లితండ్రులకు ఉండే ఆందోళనలను పరిష్కరించడంలో జన్యుపర సలహా సంప్రదింపులు సహాయపడతాయి. రక్తసంబంధీకులలో వివాహాలు సాధారణంగా జరిగే ప్రాంతాలలో, హెచ్ఈడి సంబంధిత జన్యుపర లోపాలు సంక్రమించే ప్రమాదం ఎక్కువగా ఉండవచ్చు. ఇది హెచ్ఈడిగురించి అవగాహన పెంచడం మరియు జీవితకాల పరిణామాలను తగ్గించడానికి త్వరితంగా గుర్తించే పద్ధతులను పాటించడం ప్రాధాన్యతను నొక్కిచెప్తున్నది.

## హెచ్ఈడి గురించిన వాస్తవాలు

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో చేసిన ఒక పూర్వ జనాభా అధ్యయనం (ఆంధ్రప్రదేశ్ ఐ డిజీజ్ స్టడీ లేదా ఎపిఈడిఎస్) రక్తసంబంధం మరియు కళ్ళపై దాని ప్రభావంగురించి కొన్ని దిగ్భ్రమ చెందే వాస్తవాలను వెల్లడించింది.

మేనమామలు మరియు మేనకోడళ్ల మధ్య లేదా మేనరికాల పెళ్ళిళ్ళ కారణంగా కొన్ని కంటి వ్యాధులు పెరిగే ప్రమాదం ఉన్నదని అధ్యయనం కనుగొన్నది.

రక్తసంబంధం సంబంధిత ప్రమాదాలగురించి మరింత అవగాహన అవసరాన్ని మరియు కాబోయే తల్లితండ్రులకు జన్యుపర సలహా సంప్రదింపుల ప్రాధాన్యతను ఈ ఫలితాలు ఎత్తిచూపుతున్నాయి. సమస్య జన్యుపర అంశాన్ని విస్మరిస్తూ, కుటుంబాలు చూపు పోవడాన్ని ఇతర కారకాలకు ఆపాదించవచ్చు. అదనంగా, ప్రత్యేక కంటి సంరక్షణ సౌకర్యాల అందుబాటు పరిమితమవడంవలన సమస్య ముదురుతుంది. ఇది రోగనిర్ధారణ మరియు చికిత్స ఆలస్యమవడానికి దారితీస్తుంది.

## చికిత్స మరియు నిర్వహణ:

ప్రామాణిక శస్త్రచికిత్సా ప్రక్రియలతో కొన్ని కేసులకు చికిత్స చేయవచ్చు. మరికొన్ని శస్త్రచికిత్స ద్వారా సరికాకపోవచ్చు. ఈ కేసులలో దృష్టి మాంద్య పరికరాలు, జీవనశైలిలో మార్పులు మరియు సహాయక సంరక్షణ అవసరం కావచ్చు. అందువలననే సరైన సమయంలో గుర్తించడం, జన్యుపర సలహాలు, జన్యుపర పరీక్షలు మరియు విస్తరణ వృత్తాన్ని భగ్నం చేయడంద్వారా ఈ సమస్యల ప్రమాదాన్ని తగ్గించడం కీలకం.

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ హైదరాబాద్ కల్లం అంజిరెడ్డి ప్రాంగణంలో నేత్ర వైద్యులు **డా మంజుశ్రీ భాతే** ఈ కార్యక్రమ ప్రాధాన్యతను నొక్కి చెపుతూ ఇలా అన్నారు. "ఈ ప్రాంతంలో విశ్వసనీయ నేత్ర సంరక్షణా సంస్థగా, వ్యక్తులు మరియు కుటుంబాలపై వంశపారంపర్య కంటి వ్యాధుల తీవ్ర ప్రభావాన్ని మేము అర్థం చేసుకున్నాము. పునరుద్ధరించలేని అంధత్వ సమస్యలపట్ల అవగాహన పెంచడం; అల్పదృష్టి పరికరాలు, దృష్టి పునరావాసం మరియు ఇతర సేవలతోసహా సమయానుకూలమైన మరియు తగిన జోక్యాలను అందించడంద్వారా సమాజానికి తెలియబరిచి, ఈ వ్యాధుల భారాన్ని తగ్గించడంలో సహాయపడటం మా లక్ష్యం. అదనంగా, భావి తరాలకు మన దృష్టిని పరిరక్షించడంలో జన్యుపర సలహా సంప్రదింపులు అందించడం మాకు సహాయపడవచ్చు."

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 290+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 68 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.